# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

బుధవారం, 22 నవంబర్ 2023 4 పేజీలు


## పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి


**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**



2 లో

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల 2వ రాండమైజేషన్ పూర్తి

▼ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



2 లో

## మురుగు నీటి కుంటను తలపిస్తున్న రోడ్డు

### పట్టించుకోని అధికారులు





**ఖానాపూర్ నవంబర్ 21 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్లో రోడ్డు మురుగునీటి కుంట ను తలపిస్తుంది. మురుగునీరు డ్రైనేజీ లోనికి వెళ్లే మార్గమును పూర్తిగా మూసివేయడంతో ఈ పరిస్థితి దాపురించింది. అధికారులు తక్షణమే స్పందించి మురుగునీరు డ్రైనేజీ లోనికి వెళ్లేటట్లు చేయాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. ఒక విద్యానగర్ లోనే కాక ఖానాపూర్‌లోని అన్ని ప్రాంతాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని ప్రజలు అంటున్నారు. మిషన్ భగీరథ పనుల వలన రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని అంటున్నారు. మిషన్ భగీరథ పనుల సమయంలో తవ్విన రోడ్లను మరమ్మత్తులు చేయకపోవడంతో ఆ రోడ్లపై వాహనాలు వెళ్లాలంటేనే భయంగా ఉందని ప్రజలంటున్నారు. శాంతినగర్‌లోని కుంట సైతం మురుగునీటితో నిండి దుర్గంధ భరితమైన వాసన వెదజల్లుతున్నప్పటికీ ఎవరు పట్టించుకోవడంలేదని ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే ఖానాపూర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

### ఆసిఫాబాద్ లో
## ఐటీ కలకలం

**-పారిశ్రామికవేత్త రఫిక్ జీవాని ఇంట్లో సోదాలు**

**-ఉదయం నుండి రాత్రి వరకు కొనసాగిన సోదాలు**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 21 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఐటీ అధికారుల దాడులు కలకలం సృష్టించాయి. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నీ అసిఫాబాద్, కాగజ్నగర్ పట్టణాలలో మంగళవారం ఐటి అధికారులు ఉదయం నుండి రాత్రి వరకు ఆసిఫాబాద్ లో ప్రముఖ పారిశ్రామికవేత్త రఫిక్ జీవాని , కాగజ్ నగర్‌లో కాసం శ్రీనివాస్ ఇంట్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు లావాదేవీలు, డబ్బుల వివరాలు వ్యాపార లావాదేవుల పత్రాలను పరిశీలించారు. ఐటీ అధికారులు వివరాలు వెల్లడించాల్సి ఉంది.



## ఓటు హక్కును వినియోగించుకునేందుకు గుర్తింపు కార్డు తప్పనిసరి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్**



**ఆదిలాబాదు బ్యూరో, నవంబర్ 21, సూర్య మేజర్ న్యూస్ :**

ఓటు హక్కును వినియోగించుకునేందుకు గుర్తింపు కార్డు తప్పనిసరి అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ పి.ఎస్. తెలిపారు. మంగళవారం ఆదిలాబాదు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఇంటినుండి ఓటింగ్, పోస్టల్ బాలెట్ల పంపిణీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన 13 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక గుర్తింపు కార్డుతో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వయోవృద్ధులు, దివ్యంగులకు పోస్టల్ బ్యాలట్ ద్వారా ఇంటి నుండి ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించిందని, అందుకు అవసరమైన పూర్తీ ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో 765 మంది ఇంటినుండి ఓటింగ్ సదుపాయాన్ని వినియోగించుకోనున్నారని తెలిపారు. ఆదిలాబాదు నియోజకవర్గంలో వయోవృద్ధులు 389, దివ్యాంగులు 121 మంది, బోథ్ నియోజకవర్గంలో వయోవృద్ధులు 162, దివ్యాంగులు 93 మందికి ఇంటి నుండి పోస్టల్ బ్యాలట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్త, రిటర్నింగ్ అధికారి స్రవంతి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్





**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్21,సూర్య మేజర్ న్యూస్:**

శాసనసభ నియోజకవర్గ ఎన్నికల సందర్భంగా నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్దంగా ఉ ండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిస వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో శాసనసభ సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఆయా జిల్లాలలో ప్రత్యేక బృందాలను నియమించడం ద్వారా ఎన్నికల నిర్వహణపై పర్యవేక్షించడం జరుగుతుందని, పోలింగ్ రోజున అత్యవసర సేవలు క్రింద విధులు నిర్వహించే వారు తమ ఓటు హక్కు ముందస్తుగా వినియోగించుకునేందుకు భారత ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందని, పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకున్న ఓటర్ల కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులకు తప్పనిసరిగా ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల జాబితా వివరాలను అందజేయాలని, ఇంటి వద్ద నుంచి ఓటు సేకరణ వివరాలను ప్రతి రోజు మీడియా ద్వారా తెలియజేయాలని తెలిపారు. పట్టణ ప్రాంతాలలోని పోలింగ్ కేంద్రాలలో 100 శాతం, గ్రామీణ ప్రాంతాలలోని పోలింగ్ కేంద్రాలలో 60 శాతం వెబ్ క్యాస్టింగ్ చేయాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలని, ప్రతి రోజు ఓటరు గుర్తింపు కార్డులు, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీపై నివేదిక అందించాలని, ప్రతి రోజు నోడల్ అధికారి ద్వారా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీపై సమీక్ష నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే అత్యవసర సేవలు అందిస్తున్న వారు, ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈ.వి.ఎం. యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి, కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలని తెలిపారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, వారికి అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ.వి.ఎం. యంత్రాల పంపిణీ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందు కు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు పరిశీలించి భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అనుమతులు మంజూరు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో 002-చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004- మంచిర్యాల నియోజకవర్గాలలో ఈ నెల 30న జరుగనున్న పోలింగ్ కొరకు మొత్తంగా 743 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లా పరిధిలో చెక్పోస్టులు ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రచారంలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రత్యేకంగా పర్యవేక్షించడంతో పాటు ఖర్చులను లెక్కించడం జరుగుతుందని, ర్యాలీలు, సభలు, సమావేశాలు, ప్రకటనల కొరకు చేసుకున్న దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అనుమతులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు పాలనాధికారి (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, 004 - మంచిర్యాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాములు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల 2వ రాండమైజేషన్ పూర్తి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



**ఆసిఫాబాద్ ప్రతినిధి 21 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

శాసనసభ నియోజకవర్గ ఎన్నికలలో భాగంగా ఈ నెల 30వ తేదీ జరుగనున్న పోలింగ్ సందర్భంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల 2వ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 005-ఆసిఫాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు రాహుల్ మహివాల్,ఆసిఫాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి దాసరి వేణుతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల 2వ రాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు సజావుగా సాగేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాలోని 005-ఆసిఫాబాద్ నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన 305 పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి వి ప్యాట్ల 2వ విడత కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎన్నికలు సజావుగా సాగేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో

## విద్యార్థులకు సి పి ఆర్ పై శిక్షణ



**భైంసా , నవంబర్21,సూర్య మేజర్ న్యూస్:**

భైంసా పట్టణంలోని శ్రీ మేధా ఉన్నత పాఠశాలలో గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల వారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సిపిఆర్ పై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురుకృపా కళాశాల ఈఎంటీ శిక్షకులు గణేష్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో ఎవరైనా గుండెపోటుతో బాధపడుతున్నట్లయితే తక్షణమే సిపిఆర్ ద్వారా ఆ వ్యక్తిని ప్రాణాపాయ స్థితి నుండి కాపాడవచ్చునని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య భారతి రాష్ట్ర సభ్యులు డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చిన్ననాటి నుండే ఆరోగ్య అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు.అంతేగాకుండా అల్ప ఆయుష్మ మరణాలకు కారణాలైన గుండె , మధుమేహం వంటి వ్యాధులు రాకుండా చూసుకోవాలని అన్నారు. అలాగే అసంక్రమిత వ్యాధులైన బిపి,షుగర్, ఊబకాయం వంటి జబ్బులు రాకుండా విద్యార్థి దశ నుండి జాగ్రత్త పడాలని అన్నారు.అనంతరం పాఠశాల విద్యార్థులు సిపిఆర్ శిక్షణను నేర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ మేధా హై స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిందే సాయినాథ్, పాఠశాల డైరెక్టర్ సిందే ప్రేమానంద్,అకాడమీ డైరెక్టర్ సందీప్,పాఠశాల కరస్పాండెంట్ ఎం. శ్రీకాంత్,గురుకృపా ఒకేషనల్ కళాశాల అధ్యాపకులు నరేష్ గౌడ్, గణేష్ , పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఎన్నికల అధికారులు



**బెల్లంపల్లి నవంబర్ 21 సూర్య మేజర్ న్యూస్.**

బెల్లంపల్లి నియోజకవర్గం ఎన్నికల జనరల్ అబ్జర్వర్ విశ్వజిత్ దత్తు బెల్లంపల్లి గ్రామీణ ఏరియా లోని తాళ్ళ గురజాల,మాలగురజాల,ధుగునేపల్లి,పెరకాపల్లి,బట్టవానపల్లి, చంద్రవెల్లి, పెద్దాబుద్దే, చాకెపల్లి గ్రామాల అన్నీ పోలింగ్ స్టేషన్ లను సందర్శించి అక్కడి పరిస్థితులను గమనించారు, అదేవిధంగా ఎన్నికల సిబ్బందికి తగు సూచనలు చేసినారు. ఆయన వెంట రెవిన్యూ సిబ్బందితో పాటు బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజకుమార్ గౌడ్, తాళ్ళగురజాల ఎస్ ఐ నరేష్ తదితరులు ఉన్నారు వున్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్:** నూతన కమిటీ ఎన్నిక అంబేద్కర్ ఆశయ సాధనకై అంబేద్కర్ వాదులంతా కృషి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ యువజన సంఘం మోదెలలోని నెహ్రూ నగర్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అయన పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్తో కలిసి మాట్లాడుతూ భవిష్యత్తులో అంబేద్కర్ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. అనంతరం మోదెల నెహ్రూ నగర్ కమిటీని ఎన్నుకున్నారు.నూతన కమిటీఅధ్యక్షులుగా సందీప్, ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా రంజిత్,కోశాధికారిగా ప్రమోద్, కార్యదర్శులుగా మహేందర్, ప్రచార కార్యదర్శులు సత్యం, రాజశేఖర్, రమేష్,కోడి ప్రవీణ్, మంచాల ప్రశాంత్,మగ్గిడి రాజకుమార్, కోడి సంతోష్, నెల్సన్, కుమార్, శ్రవణ్, శివ, చరణ్, నవీన్,హుస్సేన్, కార్తీక్, కళ్యాణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సూర్య

బుధవారం,22 నవంబర్ 2023

# సూక్ష్మ పరిశీలకుల రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

## -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 21 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణ కొరకు సూక్ష్మ పరిశీలకుల రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు రాహుల్ మహివాల్, పోలీస్ పరిశీలకులు డి.కె. చౌదరి, జిల్లా ఎస్ పీ సురేష్ కుమార్ తో కలిసి సూక్ష్మ పరిశీలకుల రాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ నియోజకవర్గాలలో ఈనెల 30వ తేదీన జరగనున్న పోలింగ్ సందర్భంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పూర్తిస్థాయి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో సిర్పూర్ నియోజకవర్గంలోని 42 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు 43 మంది, ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని 39 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు 39 మంది నియమించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజున సూక్ష్మ పరిశీలకులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియ తీరును నివేదిక రూపంలో అందిస్తారని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శాసనసభ ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్






**ఆదిలాబాదు బ్యూరో,నవంబర్ 21,సూర్య మేజర్ న్యూస్ :**

శాసనసభ ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్ నుండి సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి ఆయన జిల్లా ఎన్నికల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, పోలింగ్ రోజు అత్యవసర సేవలు కింద విధులు నిర్వహించే ఓటర్లు తమ ఓటు హక్కు ముందస్తుగా వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని, దరఖాస్తు చేసుకున్న ఓటర్ల కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల జాబితా వివరాలను నియోజకవర్గ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులకు తప్పనిసరిగా అందజేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం, గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో 60 శాతం వెబ్ క్యాస్టింగ్ చేయాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నూతన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ నివేదిక వివరాలను సమర్పించాలని అన్నారు. జిల్లాలో ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేసి ఏరోజుకారోజు నివేదిక అందించాలని అన్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి, ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, వారికి అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందు కు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ పి.ఎస్. మాట్లాడుతూ, ఆదిలాబాదు జిల్లాలో ఓటరు గుర్తింపు కార్డులు, ఓటరు సమాచార స్లిప్పులు త్వరితగతిన పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫెరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్త, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

## -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 21నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 30వ తేదీన పోలింగ్ అనంతరం డిసెంబర్ 3వ తేదీన నిర్వహించు కౌంటింగ్ ప్రక్రియ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఎన్నికల సాధారణ పరిశీలకులు రాహుల్ మహివాల్, పోలీస్ పరిశీలకులు డి. కె. చౌదరి, జిల్లా ఎస్ పీ సురేష్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ నియోజకవర్గాలకు జరగనున్న ఎన్నికలలో భాగంగా డిసెంబర్ 3న కౌంటింగ్ జరుగుతున్న, ఈ క్రమంలో కౌంటింగ్ కేంద్రంలో అధికారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, తాగునీరు, విద్యుత్, కౌంటింగ్ హాల్స్, కౌంటర్లు, ఇతర పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సిసి కెమెరాలతో పర్యవేక్షిస్తూ బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ రోజున అధికారులకు, అభ్యర్థులకు వేరువేరు ప్రదేశాలలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లాలో పోలింగ్, కౌంటింగ్ కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకటరమణ, కలెక్టరేట్ ఏ ఓ రఫతుల్లా, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# కూటి కోసం కోటి తిప్పలు

## ..కడుపు నిండాలంటే ఈ ప్రయాణం తప్పదు

**బాసర సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన చదువుల తల్లి శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారి కొలువుదీరిన క్షేత్రంలో బాసర గ్రామానికి చెందిన రాం పటేల్ తన జీవనోపాధి కోసం కొత్త ఆలోచన తెరపైకి తెచ్చాడు. నిత్యం శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకునేందుకు వేల సంఖ్యలో భక్తులు ఇక్కడికి వస్తుంటారు. ఇక్కడికి వచ్చేవారి భక్తుల సౌకర్యార్థం బస్సులు,ఆటోలలో ప్రయాణిస్తారు. దీంతో భక్తులకు మరింత ప్రయాణ సౌకర్యార్థం కల్పించేందుకు మహారాష్ట్రలోని ప్రసిద్ధ పుణ్యక్షేమైనా షిరిడి, పండరీపూర్, కొల్హాపూర్ పుణ్యక్షేత్రం తరహాలో ఇక్కడ కూడ గుర్రపు రథాన్ని పండరీ పూర్ నుండి సుమారు మూడు లక్షల రూపాయల వరకు కొనుగోలు చేసి గుర్రపు రథంను తెప్పించాడు, అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం బాసర స్టేషన్ నుండి ఆలయం వరకు ఆలయం నుండి గోదావరి నది,పాప హరేశ్వర ఆలయం వరకు భక్తులను వాటిపై ఎక్కించి తన జీవనోపాధిని పొందుతున్నారు. ఒక్కో భక్తుడికి సుమారు 30 రూపాయల వరకు తీసుకుంటున్నట్లు, దీంతోపాటు శుభ కార్యక్రమంతో పాటు ఎవరైనా పెండ్లిలకు రథాన్ని కావలసినవారు ఈ మొబైల్ నెంబర్ 8464899162 బుక్ చేసుకోవాలని రాం పటేల్ తెలిపారు.



# పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి





## -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,నవంబర్ 21,సూర్య మేజర్ న్యూస్:**

ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, అత్యవసర సేవలు అందిస్తున్న వారు, భారత ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన పోలింగ్ అథారిటీ పాస్లు పొందనున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు శాసనసభ నియోజకవర్గ ఎన్నికల సందర్భంగా కల్పించిన పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని 004-మంచిర్యాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ ఈ నెల 30న జరుగనున్న పోలింగ్ రోజున అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్నికలలో భాగంగా జిల్లాలో 002-చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004-మంచిర్యాల నియోజకవర్గాలలో సహాయక పోలింగ్ కేంద్రాలను కలుపుకొని మొత్తంగా 743 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకొని అర్హత గల వారు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి...సీఐ కృష్ణ



**లక్షెట్టిపేట. సూర్య మేజర్ న్యూస్**

అసెంబ్లీ ఎన్నికలు. ప్రశాంతంగా జరిగేలా చూడాలి లక్షెట్టిపేట.దండేపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుంచి. బీఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ తో పాటు అన్ని పార్టీల నాయకులకు



కార్యకర్తలకు ఈరోజు ఎన్నికల గురించి గురునాయక్ గార్డెన్. మంగళవారం .సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది. ఈసందర్భంగా సిఐ కృష్ణ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా, సమర్థవంతగా జరిగేలా అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు చూడాలన్నారు. పోలీసులకు విధులకు సహకరించాలని, ఎవ్వరు కూడా పిఓ అనుమతి లేకుండా బూత్ లోనికి వెళ్లకూడదన్నారు. సమస్య వచ్చినా.సివిఐజిఐల్. యాప్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకొని అందులో పిర్యాదు చేయాలన్నారు, మంచిర్యాల జిల్లాలో పోలింగ్ సాయంత్ర 4గంటలకే ముగుస్తుందని, 4లోపు గేట్ లోపల ఉన్నవారు మాత్రమే ఓటు వెవడానికి అవకాశం ఉందన్నారు, పోలింగ్ కేంద్రాల వద్ద జనం గుమ్మిగూడరాదన్నారు. ఎన్నికల 48గంటల ముందు ప్రచారం ఆపివేయలని మైకులు వాహనాలు తిరగకూడదన్నారు. ఎవరైనా గొడవలు పడ్డ, గొడవలకు ప్రేరేపించే ప్రయత్నం చేసినా కేసులుపెట్టడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో.. ఎస్సై లక్ష్మణ్, దండేపల్లి ఎస్సై ప్రసాద్, ఎస్సై.టు రామయ్య , సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటమి భయంతో వివేక్ ఇంటిపై ఐటి దాడులు



**మందమర్రి టౌన్, నవంబర్ 21, సూర్య మేజర్ న్యూస్.**

బీఆర్ఎస్ ఓటమి భయంతో చెన్నూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి ఇంటిపై ఐటి దాడులను చేపిస్తున్నారని మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. బాల్క సుమన్ ఓటమి భయం పట్టుకుని ఏమి చేయాలో తెలియక రెండు రోజులు హైదరాబాదులో ఉండి వివేక్ వెంకటస్వామి గెలుపు ఖాయమని తెలిసి వివేక్ ఇంటిపై ఐటి దాడులు చేయడం సిగ్గుమాలిన చర్య అని, ఇలాంటి దాడులు మానకపోతే తీవ్ర ఆందోళన చేస్తామని మందమర్రి పట్టణ కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేరువట్ల శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షుడు కనకం రాజు, చోటేమియా, రాయబారపు కిరణ్, సది, అంజయ్య, బోయిన్ పల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి ఇంటిపై ఐటి దాడులు



**మంచిర్యాల రూరల్ , నవంబర్ 21, సూర్య మేజర్ న్యూస్.**

మాజీ పార్లమెంటు సభ్యులు మరియు చెన్నూరు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న వివేక్ వెంకటస్వామి ఇళ్లల్లో ఐటి అధికారులు మంగళవారం ఉదయం నుండి హైదరాబాదులోని సోమాజిగూడలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీ కాలనీ ఇండ్లలో ఏకధాటిగా సోదాలు నిర్వహించారు.ఆయన ఇంటితోపాటు తనకి సంబంధించిన కంపెనీలు మరియు తన ముఖ్య అనుచరుల బంధువుల ఇండ్లలో ఐటి దాడులు జరిగాయి .ఇది బిఆర్ఎస్ ప్రభుత్వం పన్నిన కుట్రే నని అనుచరులు , అభిమానులు మరియు కార్యకర్తలు ఆయన ఇంటి ముందు కూర్చొని ధర్నా నిర్వహించారు. అదే నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాల్క సుమన్ డౌన్ డౌన్, ఐటీ అధికారుల్లారా గో బ్యాక్ అంటూ పెద్ద ఎత్తున నినాదించారు. కాగా మంగళవారం ఉదయం 6:30 గంటలకు వివేక్ వెంకటస్వామి శ్రీరాంపూర్ గనులపై ప్రచార నిమిత్తం గేట్ మీటింగ్ నిర్వహించుట కొరకు తయారవుతున్న సమయంలో ఐటి అధికారులు ఇంటిని చుట్టుముట్టారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

## వివేక్ వెంకటస్వామి పై ఐ.టి. సోదాలకు నిరసనగా చెన్నూర్ లో కాంగ్రెస్ నిరసన

**చెన్నూర్ , నవంబర్ 21,సూర్య మేజర్ న్యూస్**

చెన్నూర్ నియోజక వర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వివేక్ వెంకటస్వామి ఇంటిపై ఐ.టి. సోదాలకు నిరసనగా కాంగ్రెస్ శ్రేణులు భారి ర్యాలి చేసి నిరసన తెలియజేశారు., పట్టణంలోని మహంకాళి వీధి నుండి పద్మ నగర్ వరకు ర్యాలి నిర్వహించి జాతీయ రహదారి పై రాస్తా రోకో నిర్వహించారు, వివేక్ వెంకటస్వామి ఇంటిపై ఐ.టి. సోదాలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఐ.టి.దాడులకు కారణం బిఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ కారణమంటూ వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో మూల రాజిరెడ్డి ,సుశీల్, చింతల శ్రీనివాస్, పోగుల సతీష్, చందర్ పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### -వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

### -ఎస్సీ కార్పొరేషన్ ఈడి చాతరాజు దుర్గాప్రసాద్

**లక్షెట్టిపేట . సూర్య మేజర్ న్యూస్ :**

వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తరజు దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాలు, తప్ప లేకుండా నాణ్యమైన గింజలనే తీసుకు రావాలన్నారు. రైతులు ఇబ్బంది పడకూడదని ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఆయన వెంట డిస్టిక్ అడల్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పురుషోత్తం నాయక్ స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తోంకిని ఆలయానికి పాదయాత్రగా తరలిన భక్తులు

**కౌటాల నవంబర్ 21 సూర్య మేజర్ న్యూస్**

సిర్పూర్ టి మండలం సిద్ది టోనకిని హనుమాన్ ఆలయానికి మంగళవారం రోజున భక్త జనం పోటెత్తారు ఏటా కార్తీక మాసం రెండో మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 22 వ మహా పాదయాత్రకు కౌటాల నుండి ఈ సంవత్సరం కూడా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### భక్తుల అపార నమ్మకం

ఆలయంలో సిద్ది హనుమాన్ ను దర్శించుకుని ముడుపులు కడితే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల అపార నమ్మకం .దీంతో ఏటా కార్తీక మాసంలో కగజ్ నగర్ పట్టణంతో పాటు కౌటాల బెజ్జూర్ మండలాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు